పత్రికాప్రకటన                                                    కాకినాడ, 1.1.2019

నూతన సంవత్సరంలో  అందరి సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా, ఆదర్శవంతంగా నిలుపుదామని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా పిలుపు నిచ్చారు.  మంగళవారం ఆంగ్ల నూతన సంవత్సరాది పురస్కరించి పలువులు ప్రముఖులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థలు, విద్యార్థులు జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాను ఉదయం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విశాల్ గున్నీ, జాయింట్ కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, జిల్లా ఐఎఎస్ అధికారులు, నిషాంత్‌కుమార్, వి.వినోద్‌కుమార్, సాయికాంత్ వర్మ, అభిషిక్త కిషోర్, సుమిత్ కుమార్ గాంధీ, అసిస్టెంట్ కలెక్టర్ ధ్యానచంద్ర, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,  వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందిచారు. అలాగే తనను కలిసిన ఉమామనోస వికాస కేంద్రం బాలలతో జిల్లా కలెక్టర్ ఉత్సాహంగా గడిపారు.  జిల్లా ప్రగతి కొరకు అంకిత భావంతో కృషి చేస్తున్నందుకు జిల్లా అధికారులకు, ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలియజేసి, క్రొత్త సంవత్సరంలో మరిన్ని విజయాలను అందుకోవాలని కాక్షించారు.

(సమాచార శాఖచే జారీ)